# రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు శుభవార్త

## - ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్(ఇవాచ్ఎస్) కార్డులపై ఇతర రాష్ట్రాల్లోను వైద్యసేవలు

**విజయవాడ,ఆగస్టు13,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ప్రభుత్వం ఉద్యోగులకు శుభవార్త చెప్పింది. ప్రభుత్వ ఉద్యోగుల కోసం నిరే ్దశించిన ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్(ఈహెచ్ఎస్) కార్డులపై ఇతర రాష్ట్రాల్లోను వైద్యసేవలు కోసం అనుమతినిచ్చింది.ఆరోగ్యశ్రీ తరహాలోనే ప్రభుత్వ ఉద్యోగులు ఈహెచ్ఎస్ కార్డులపై ఇతర రాష్ట్రాల్లోని ఆస్పత్రుల్లో వైద్యసేవలు పొందేందుకు అనుమతిని ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.ఉద్యోగుల ఆరోగ్య బీమా కింది ఇప్పటి వరకు కవర్‌గాని 565 వైద్య విధానాలను ఉద్యోగులకు వర్తింపచేయాలని నిర్ణయం తీసుకుంది. వైద్య ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి ఎం.టీ.కృష్ణబాబు ఉత్తర్వులు జారీ చేసారు.ఈహెచ్ఎస్ ద్వారా వైద్యం చేసిన బిల్లులను ఆరోగ్యశ్రీ తరహాలోనే 21 రోజుల్లోనే ఆటోడెబిట్ స్కీమ్ ద్వారా చెల్లింపులకు అంగీకారం తెలిపింది. విశ్రాంత ఉద్యోగులు,వారి కుటుంబ సభ్యులకు ఇతర రాష్ట్రాలో ఈహెచ్ఎస్ కార్డుపై వైద్యసేవలు పొందేందుకు వీలుగా అనుమతిని ఇచ్చారు.మరె వైపు నెట్‌వర్క్ ఆస్పత్రుల్లో ఈహెచ్ఎస్ కార్డుల సమన్వయానికి ఆరోగ్యమిత్రలకు ఆదేశాలు జారీ చేస్తామని ప్రభుత్వం తాజా ఉత్తర్వుల్లో స్పష్టబా పేర్కొంది.ఇటీవల ఉద్యోగ సంఘాలతో నిర్వహించిన మంత్రుల కమిటీ సమావేశం తరువాత ఉదో ్యగులకు సంబంధించిన ఈహెచ్ఎస్‌పై ఏపీ ప్రభుత్వం ఈ ఉత్తర్వులు జారీ చేసింది.ఉద్యోగ సంఘాలు డిమాండ చేసిన దిశలో మరో ఏడాది పాటు మెడికల్ రిఎంబర్‌మెంట్‌ను పథకాన్ని పొడిగించేందుకు వీలుగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు సమాచారం.

## రైల్వే డివిజన్‌లో 18న భద్రతా కమిషనర్ తనిఖీలు

**గుంతకల్లురైల్వే, ఆగస్టు 13 ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే సర్కిల్‌కు చెందిన రైల్వే భద్రతా కమిషనర్ అభయ్‌కుమార్‌రాయ్ ఈనెల 18న గుంతకల్లు రైల్వే డివిజన్‌లో విస్తృత తనిఖీలు నిర్వహించనున్నారు. దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్, గుంతకల్లు-ధర్మవరం సెక్షన్‌లోని జంగాలపల్లి-ప్రసన్నాయనపల్లిల మధ్య పూర్తైన 9.30 రూట్ కిలోమీటర్లు, ప్రసన్నాయనపల్లి-అనంతపురం 4.92 ఆర్‌టిఎంలు, అనంతపురం-తాడిచెర్లల మధ్య పైర్తైన మరో 7.47 ఆర్‌టిఎంలు కలిపి ఈ సెక్షన్‌లో మొత్తం 21.69 రూట్ కిలోమీటర్లతోపాటు ఈ రైల్వే స్టేషన్లలోని యార్డులలో పూర్తైన డబ్లింగ్, విద్యుత్ రైలు మార్గాల ట్రాక్ కిలోమీటర్లను రైల్వే భద్రతా కమిషనర్ ఎ.కె.రాయ్ విస్తృత తనిఖీలు, వేగనిర్ధారణ పరీక్షలు నిర్వహించనున్నారు. ఇప్పటికే రైల్వే శాఖ ఈ మార్గంలో ఇంజినీరింగ్, విద్యుదీకరణ పనులను పూర్తి చేసింది. శుక్రవారం నుంచి ఈ రైలు మార్గాన్ని, రైల్వే నెట్‌వర్క్‌తో అనుసంధాన పరిచే సాంకేతిక ప్రీ-ఇంటర్లాకింగ్, ఇంటర్లాకింగ్ పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టారు. సిఆర్ఎస్ ఎకె రాయ్ తనిఖీల అనంతరం రైలు మార్గాన్ని వినియోగించుకునేందుకు, రైళ్లను నిర్వహించేందుకు అనుమతి మంజూరు చేయాల్సి ఉంది. సిఆర్ఎస్ అనుమతులు రాగానే ఎగువ రైలు మార్గాంపై రైళ్ల రాకపోకలను ప్రారంభిస్తామని సంబంధిత అధికారులు తెలిపారు.



రూ.40 లక్షల చెక్కును ఫిర్యాదికి అందచేస్తున్న న్యాయమూర్తి యు.రామ్మోహాన్

## చెల్లని చెక్కు కేసును పరిష్కరించిన న్యాయమూర్తి యు.రామ్మోహాన్

### రాజీ పడితే కక్షిదారులకు వ్యయ ప్రయాసలు తొలుగుతాయన్న జడ్జి

**విజయవాడ,ఆగస్టు 13,ప్రభాతవార్త** జాతీయ మెగా లోక్ అదాలత్‌లో భాగంగా శనివారం నిర్వహించిన మెగా లోక్ అదాలత్‌లో మున్సిపల్ కార్పొరేషన్ కోర్టు మెజిస్ట్రేట్ యు.రామ్మోహాన్ ఒక చెల్లని చెక్కు కేసును రూ.40 లక్షలకు పరిష్కరించారు. పరిష్కరించిన రూ.40 లక్షల చెక్కును లోక్ అదాలత్‌లో స్వయంగా తన చేతుల మీదుగా ఫిర్యాదికి అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కక్షిదారులు కేసులను రాజీ చేసుకోవడం వలన వ్యయప్రయాసలు తగ్గుతాయన్నారు. రాజీ మార్గమే రాజమార్గమని, లోక్ అదాలత్‌లో రాజీ చేసుకుంటే దానిపై అప్పీలు లేదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా చెల్లని చెక్కు కేసును రూ.40 లక్షలకు పరిష్కరించి తమకు వ్యయప్రయాసలను తగ్గించినందుకు గాను కేసులో ఫిర్యాది లోక్ అదాలత్‌లో న్యాయమూర్తి యు.రామ్మోహాన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. శనివారం జరిగిన లోక్ అదాలత్‌లో మున్సిపల్ కార్పొరేషన్ కోర్టులో 89 కేసులు రూ.40 లక్షల17వేల 200కు పరిష్కరింపబడ్డాయి. ఈ లోక్ అదాలత్‌లో ఎపిపి ఎండి సిద్దిక్, న్యాయవాదులు రత్నకుమారి, జయప్రకాష్, రాంనారాయణ,సోషల్ వర్కర్ బాబూరావు, బెంజి క్లర్క్ గేదెల కుమార్,న్యాయస్థాన సిబ్బంది కొత్వాల్ అఫ్జల్ ఆలి,మునీర్ భాషా, చారి, సూపరింటెండెంట్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయ ఉద్యోగులకు క్యాష్ లెస్ వైద్యం

## రాష్ట్ర జెసి నాయకులు బొప్పరాజు, వైవి రావు

**సచివాలయం. ఆగస్టు 13. ప్రభాతవార్త:** ఆరోగ్యశ్రీలో వలే ఇతర రాష్ట్రాలలో కూడా ఎంప్లాయిస్ హెల్త్ కార్డు (ఈహెచ్ఎస్)పై ఉద్యోగులకు, రిటైర్డ్ ఉద్యోగులకు మరియు వారి కుటుంబ సభ్యులకు క్యాష్ లెస్ వైద్యం అందించేందుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని ఏపీ జెఏసీ నాయకులు బొప్పరాజు మరియు వైవీ రావు తెలిపారు. ఈహెచ్ఎస్ స్కీమ్ కింద నెట్‌వర్క్ ఆసుపత్రులలో వైద్యం నిరాకరించకుండా ఉండేందుకు మరియు ఈహెచ్ఎస్ స్కీమ్ బలోపేతానికి కూడా ప్రభుత్వం కొన్ని నిర్ణయాలకు ఆమోదం తెలిపిందన్నారు. ఇప్పటి వరకు ఈహెచ్ఎస్ స్కీమ్ కింద కవర్ కాకుండా, ఆరోగ్యశ్రీ కింద కవర్ అవుతున్న 565 ప్రొసీజర్స్ అన్నిటినీ ఈహెచ్ఎస్‌కు కూడా వర్తించే విధంగా ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చిందన్నారు. ఈహెచ్ఎస్ కార్డుపై నెట్‌వర్క్ హాస్పిటల్ వారు వైద్యం చేస్తే, వారి బిల్లులు సకాలంలో పేమెంట్స్ జరగనందున ఆసుపత్రి వారు ఈహెచ్ఎస్ కార్డుపై వైద్యం చేయటానికి నిరాకరిస్తున్నారన్నారు. ఇప్పుడు ఈహెచ్ఎస్ కార్డుపై వైద్యం చేయించుకున్న వాటికి అయ్యే బిల్లు పేమెంట్స్‌ను ఆరోగ్యశ్రీ పేమెంట్స్ మాదిరి 21 రోజుల్లో ఆటో డెబిట్ స్కీమ్ ద్వారా పేమెంట్స్ కూడా వెంటనే చెల్లించటానికి ప్రభుత్వం అంగీకరించిందన్నారు. నెట్‌వర్క్ ఆసుపత్రుల్లో హెల్ప్ డెస్క్‌లు, అక్కడ సేవలందిస్తున్న ఆరోగ్యమిత్ర వ్యవస్థను బలోపేతం చేస్తూ, ఆరోగ్య మిత్రులు ఈహెచ్ఎస్ హోల్డర్స్‌కు పూర్తి స్థాయిలో సహకారం అందిస్తూ సహకరించే విధంగా, నెట్‌వర్క్ ఆసుపత్రుల్లో కూడా పూర్తి స్థాయి వైద్యం అందించే విధంగా ప్రభుత్వం చర ్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. పై అంశాలపై ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చారని తెలియగానే ఏపీ జెఏసీ అమరావతి పక్షాన రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎంటీ కృష్ణబాబును కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కృష్ణబాబు మాట్లాడుతూ రా ష్ట్రంలోని ఉద్యోగులకు, పెన ్షనర్లకు ఈహెచ్ఎస్ కార్డుపై వైద్యం చేయించేందుకు అన్నీ రకాల చర ్యలు చేపడతామని తెలిపారు. అలాగే ఇప్పటికే కాలపరిమితి పూర్తయిన ఎంప్లాయిస్ మెడికల్ రీయింబర్స్‌మెంట్ పథకాన్ని 31.7.23 వరకు కొనసాగించడానికి సీఎం ఆమోదం కొరకు ఫైలు పంపడం జరిగిందని,

సీఎం నుండి ఆమోదం పొందగానే ఉత్తర్వులు ఇస్తామని తెలిపారు. సుదీర్ఘకాలంగా ఈహెచ్ఎస్ స్కీం అమలుపై ఉద్యోగులకు ఉన్న సమస్యలను అర్థం చేసుకొని ప్రభుత్వ ఉత్తర్వులు ఇచ్చిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి,

మంత్రివర్యులు బొత్స సత్యనారాయణ, మెడికల్ అండ్ హెల్త్ ప్రిన్సిపల్ సెక్రటరీ ముద్దాడ రవిచంద్ర, వైద్య ఆరోగ్యశాఖ ప్రిని ్సపల్ సెక్రటరీ కృష్ణబాబుకి ఏపీ జెఏసీ అమరావతి పక్షాన నాయకులు బొప్పరాజు, వైవీ రావు, ఆర్‌వీ రాజేష్ తదితర ఉద్యోగ సంఘ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

# విజయవాడలో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో 15న స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు

విజయవాడ.ఆగస్టు13,ప్రభాతవార్తప్రతినిధి: విజయవాడ ఇందిరా గాంధీ నగర పాలక సంస్థ మైదానంలో ఈ నెల15న భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఏపీ ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమాలకు సంబంధించి ముందస్తు ఏర్పాట్లును ఐఅండ్‌పీఆర్ అధికారులు పర్యవేక్షించారు.వారి ఐఅ ండ్‌పీఆర్ కమీషనర్ టి.విజయకుమార్ పలు మార్గదర్శనాలు చేసారు.మైదానంలోకి తిరంగా ర్యాలీగా జాతీయ జెండాలను పట్టి ప్రదర్శనగా వచ్చేందుకు వీలుగా శనివారం రిహార్సల్ ్సను నిర్వహించారు.డీజీపీ కసిరెడ్డి రాజేంద్రనాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో పెరడ్ రిహార్సల్స్‌ను పర్యవేక్షించారు..ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ జాతీయ పతాకాన్ని సీఎం జగన్మోహనరెడ్డి ఆవిష్కరిస్తారని తెలిపారు.అనంతరం ఆయన పోలీసుల పేరేడ్‌తో పాటుగా,వివిధ దళాల,విద్యార్థుల.క్రీడాకారుల గౌరవవందనం స్వీకరిసా ్తరని స్పష్టం చేసారు.ఉత్సవాల్లో భాగంగా పలు కళా విన్యాసాలు.ఇతర కళారూపాలు,ప్రగతి వివరణ ప్రచారంశాలుంటాయని తెలిపారు.కరోనా నిబంధలన దృష్ట్యా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు కేవలం పరిమిత సంఖ్య వీవీఐపీలు,వీఐపీలతో పాటు కొందరు ముఖ్యులను ఆహ్వానించినట్లు తెలిపారు.వారితో పాటు కొందరికి ఆహ్వానం ఉందన్నారు.కోవిడ్ ప్రోటోకాల్‌ను అనుసరించి ఉత్సవాలు జరుగుతాయని తెలిపారు.స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాటు ్ల రెండేళ్ళగా కరోనా ఇతర కారణాలతో రద్దవుతున్న గవర్నర్ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఇచ్చే తేనీటి విందు కార ్యక్రమం హైటీ ఈ ఏడాది యథాతథంగా జరుగుతుందని రాజ్‌భవన్ వర్గాలు తెలిపాయి.

# గ్రామీణ ప్రాంతాల్లో నాసిరకం మందులు అమ్మకాలు

## - మందుల దుకాణాలతో తనిఖీ అధికారులు మిలాఖత్
## - అధిక ధరలకు మందుల విక్రయాలు

**సచివాలయం, ఆగష్టు 13, ప్రభాతవార్త :** గ్రామీణ ప్రాంతాల్లో నాసిరకం మందులు అమ్మటంతో పాటు అధిక ధరలకు విక్రయిస్తూ రోగులను దోచుకునే ప్రక్రియ కొనసాగుతుంది.మందుల దుకాణదారులతో జిల్లా మందుల తనిఖీ అధికారులు మిలాఖత్ కావటంతో వారిని నియంత్రించే పరిస్థితి లేక పోవడంతో ఇష్టానురాజ్యంగా అర్హత ఉన్నా లేకున్నా మందుల దుకాణాలు నిర్వహిస్తున్నారు. ప్రతి ప్రాంతంలోనూ దుకాణదారుల యజమానుల సంఘం ఆధ్వర్యంలో నెలవారి మామూళ్ళతో పాటు తనిఖీ రాకుండా ప్రత్యేక ప్యాకేజీలు అందిస్తుంటారు. రాష్ట్రవ్యాప్తంగా వైద్యులతో దుకాణదారులు వారి వాటాలు మాట్లాడుకోవడంతో పాటు తనిఖీ అధికారులు పర్యవేక్షణ లేకపోవడంతో విని యోగదారులను మోసం చేస్తున్నారు.కనీసం ఒక్క దుకాణంలో సైతం అర్హతలున్న వ్యక్తులు మందులు విక్రయించని పరిస్థితి కనిపిసు ్తంది. ఈ విధంగా ఎవరి వాటాలు వారికి చేరటంతో వైద్య ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులు ఏ విధమైన చర్యలు చేపట్టటం లేదని ఆకారణంగా ఇష్టానురాజ్యంగా దుకాణదారులు మాఫియాగా తయారవుతున్నారు. ఇంకా నిర్ధారణ కేంద్రాల పరిస్థితి చెప్పనవసరంలేదు సంబంధం లేని పరీక్షలు చేపిస్తూ రోగులను దోచుకుంటున్నారు. జిల్లా వైద్య శాఖాధి కారులు, మందుల నియంత్రణ తనిఖీ అధికారులు గ్రామీణ ప్రాంతాల్లో వైద్య మాఫియాలను అరికట్టాలన్నారు.

## జాతీయ లోక్ అదాలత్‌లో 7,506 కేసుల పరిష్కారం

**విజయవాడ లీగల్,ఆగస్టు 13,ప్రభాతవార్త:** శనివారం విజయవాడ,సిటీ సివిల్ కోర్టులో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో 7,506 కేసులు పరిష్కరించబడినట్లు మండల న్యాయసేవాధికార ఇంఛార్జి చైర్మన్,రెండవ అదనపు జిల్లా న్యాయమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. వీటిలో పెండింగ్ కేసులు 7,481,మోటారు యాకి ్సడెంట్ కేసులు29,క్రిమినల్ కేసులు 7,406,సివిల్ కేసులు 46,ప్రీ లిటిగేషన్ కేసులు-25 పరిష్కరించబడ్డాయని ఆయన తెలిపారు. మొత్తం 9 బెంచిలను ఏర్పాటు చేయగా అందులో ఒక న్యాయమూర్తి,ఒక న్యాయవాది,ఒక సామాజిక కార్యకర్తలు బెంచి సభ్యులుగా వ్యవహరించారని తెలిపారు.మొత్తం మీద రూ.9,42,03,470కు పరిష్కారమయినట్టు ఆయన తెలిపారు.

# రాజంపేటలో అంగరంగ వైభవంగా తిరంగా యాత్ర





**రాజంపేట అర్బన్, ఆగస్టు 13 ప్రభాతవార్త:** దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75 సంవత్సరాలు కావస్తుండడంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహిస్తున్న ఆజాదిక అమృత్ దినోత్సవ్ వేడుకలు అన్నమయ్య జిల్లా రాజంపేట పట్టణంలో అంగరంగ వైభవంగా జరిగాయి. శనివారం వేలాది మంది విద్యార్థులు భారీ జాతీయ పతాకంతో మువ్వెన్నెల జెండాలు రెపరెపలాడిస్తూ ఒకటిన్నర కిలోమీటరు దూరం పొడవున 2 కిలోమీటర్లు పొడవున హాజరు కావడంతో స్వాతంత్ర్య దినోత్సవం ముందే వచ్చినట్లుగా పండుగ వాతావరణం కనిపించింది. ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి తిరంగా యాత్రను ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషా ప్రారంభించారు. దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చిన మహనీయుల ఫోటోలు ప్లేకార్డులు పట్టుకొని దేశభక్తుల వేషదారణతో మన్యం వీరుడు, ఝాన్సీ లక్ష్మీబాయ్ గుర్రపు స్వారీలతో రథాలపై కనువిందుగొలిపేలా తిరంగా యాత్ర ప్రారంభమైంది. ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి ఆర్ అండ్ బి అతిథిగృహం వరకు తిరంగా యాత్ర స్వాతంత్ర్య స్ఫూర్తిని ప్రజల్లో రగిలించేలా విద్యార్థులు నినాదాలు చేశారు. విద్యార్థుల నినాదాలతో జాతీయత ఉప్పొంగింది. అనంతరం ఆర్ అండ్ బి బంగ్లా వద్ద జిల్లా కలెక్టర్ పిఎస్ గిరీషా అధ్యక్షతన

### జాతీయ పతాకంతో విద్యార్థుల ర్యాలీ
### అల్లూరి సీతారామరాజు విగ్రహాన్ని ఆవిష్కరించిన డిప్యూటి సిఎం అంజాద్‌బాషా

జరిగిన సభలో ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఎందరో మహనీయుల ప్రాణత్యాగ ఫలితమే నేడు స్వాతంత్ర్య ఫలాలను అనుభవిస్తున్నామని కొనియాడారు. స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగాలు చేసిన అమరవీరులను స్మరించుకోవడం మన బాధ్యత అని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు రాజంపేటలో తిరంగా యాత్ర చేపట్టామన్నారు. ఈ వేడుకను స్వయంగా తన భుజస్కందాపై మోసిన జడ్‌పి ఛైర్మన్ అమర్‌నాధ్ రెడ్డి మాట్లాడుతూ రాజంపేట చరిత్రలో కనివిని ఎరుగని రీతిలో స్వాతంత్ర్య దినోత్సవం ముందే వచ్చినట్లు తిరంగా యాత్ర శోభాయ మానంగా జరగడం ఎంతో సంతోషాన్ని ఇస్తుందన్నారు. ఇదేవిధంగా స్వా తంత్ర్య దినో త్సవ వేడు కలను కూడ నిర్వహించా లని కోరారు. అనంతరం ఉప ముఖ్య మంత్రి అంజాద్ బాషా, ఎమ్మెల్యే మేడా మల్లి కార్జునరెడ్డి, జడ్‌పి ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాధ్ రెడ్డి, రాయ చోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి, తంబళ్లపల్లె ఎమ్మెల్యే ద్వారక నాథ్‌రెడ్డి, జాయింట్ కలెక్టర్ షమీమ్, జిల్లా ఎస్‌పి విష్ణువర్ధన్‌రెడ్డి, రాజంపేట ఆర్‌డిఒ కోదండ రామిరెడ్డి, రాజంపేట మున్సిపల్ ఛైర్మన్ పోలా శ్రీనివాసులరెడ్డిలు మన్యంవీరుడు అల్లూరి సీతారామరాజు విగ్రహావిష్కరణ కావించారు.

## రైలు మార్గం పనులతో మరో మూడు రైళ్లు దారి మళ్లింపు

**గుంతకల్లురైల్వే, ఆగస్టు 13 ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే , గుంతకల్లు డివిజన్, గుంతకల్లు-ధర్మవరం సెక్షన్‌లోని జంగాలపల్లి-ప్రసన్నాయనపల్లి-అనంతపురం-తాడిచెర్ల రైల్వే స్టేషన్లలో పూర్తైన డబ్లింగ్ రైలు మార్గం అనుసంధాన, సాంకేతిక పనుల కారణంగా మరో మూడు ఎక్స్‌ప్రెస్ రైళ్లను దారి మళ్లించి నడపుతున్నట్లు రైల్వ వర్గాలు తెలిపాయి. ఈ నెల 16న తిరుపతి నుంచి అమ్రావతికు బయల్దేరే నెంబర్ 12765 సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌ను రేణిగుంట, గుత్తిల మీదుగా, ఈ నెల 16న సికింద్రాబాద్ నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 12770 సెవెన్‌హిల్స్ ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 17న సికింద్రాబాద్ నుంచి తిరుపతికి బయల్దేరే నెంబర్ 12732 సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌లను గుత్తి, రేణిగుంటల మీదుగా మళ్లించారు.

## నేటి నుంచి తెలుగు రాష్ట్రాల మీదుగా నాందేడ్-హుబ్లీ-నాందేడ్ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైళ్లు

**గుంతకల్లురైల్వే, ఆగస్టు 13 ప్రభాతవార్త:** ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రజల, ప్రయాణికుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని దక్షిణ మధ్య రైల్వే నాందేడ్-హుబ్లీ-నాందేడ్‌ల మధ్య ప్రత్యేక రైళ్లు నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. నాందేడ్ నుంచి హుబ్లీ వెళ్లే నెంబర్ 07635 త్రై వీక్లీ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 13, 20, 27 తేదీలలో శనివారాల్లో మధ్యాహ్నం 2:10 గంటలకు నాందేడ్‌లో బయల్దేరి ఆదివారం ఉదయం 11: 00 గంటలకు హుబ్లీ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో హుబ్లీ నుంచి నాందేడ్ వెళ్లే నెంబర్ 07636 త్రై వీక్లీ ఎక్స్‌ప్రెస్ ఈ నెల 14, 22, 28 తేదీలలో ప్రతి ఆదివారం ఉదయం 11:00గంటలకు హుబ్లీలో బయల్దేరి సోమవారం ఉదయం 6:50 గంటలకు నాందేడ్ చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గమధ్యంలో పూర్ణా, పర్భనీ, గంగాఖేర్, పర్లివైనాథ్, లాతూర్‌రోడ్డు, ఉద్గీర్, భల్కీ, బీదర్, జహీరాబాద్, వికారాబాద్, తాండూరు, సేడం, చిత్తాపూర్, యాద్గీర్, రాయచూరు, మంత్రాలయం, ఆధోని, గుంతకల్లు, బళ్లారి, తోరణగల్లు, హొస్పేట్, మునీరాబాద్, కొప్పల్, గదగ్ రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి.

# క్షణికావేశంలో ఆత్మహత్యకు పాల్పడిన ఇద్దరు యువకులు

## ఒకరు మృతి, మరొకరి పరిస్థితి విషమం

**పాలకొండ, ఆగస్టు 13 ప్రభాతవార్త:** విధి ఎంత బలీయమైనదో మరి. క్షణకాలంలో ఒకరి ఆయువు తీరిపోగా క్షణికావేశంతో మరో ఇద్దరు చేసిన ఆత్మహత్యాయత్నాలకు మరొకరి మృతిచెందగా మరొకరు విషమ పరిస్థితిలో వున్నాడు. ఎంతో ప్రయోజకలవుతారని ఆశించిన ఆ తల్లిదండ్రుల కలలు కల్లలుగానే మిగిల్చి అనంతలోకాలకు వెల్లిపోయిన దుర్ఘటన చోటుచేసుకుంది. కల్లముందే ఆ కన్నకొడుకులు మృతిచెందడం చూసి ఆ తల్లిదండ్రులు తల్లడిల్లిన వైనం చెప్పనలది కాదు.





కుటుంబానికి చేదోడు వాదోడుగా వుంటూ డిగ్రీ వరకు చదివి ఏదో ఒక ఉద్యోగం సంపాదించి కన్నతల్లిదండ్రులను చూసుకోవాల్సిన కుమారులు మృత్యువు పాలవ్వడంతో ఆ తల్లిదండ్రులు రోధిస్తున్న తీరు పలువురి కళ్లల్లో నీళ్లు తిరిగేలా చేసింది. ఈ హృదయవిదారక సంఘటనలు ఒకే సారి పాలకొండ మండలంలో మూడు చోట్ల చోటుచేసుకోవడంతో ఇక్కడ విషాద ఛాయలు అలముకున్నాయి. క్షణకాలంలో ఓ యువకుడు విద్యుదాఘాతానికి గురై మరణించగా, క్షణికావేశంతో మరో ఇద్దరు యువకులు బలవన్మరణానికి పాల్పడ్డారు. వీరిలో ఒకరు విద్యుత్‌వైర్లతో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడి మృతిచెందగా, మరొకరు గన్నేరు పిక్కలు మింగి ఆత్మహత్యకు ఒడిగట్టాడు. శుక్రవారం అర్ధరాత్రి పాలకొండ మండలానికి కూతవేటు దూరంలో ఉన్న కొండాపురం గ్రామానికి చెందిన భోగి సాయి(22) విద్యుత్‌షాక్‌కు గురై మృతిచెందాడు. స్థానిక ఇందరానగర్ కాలనీకి చెందిన గొర్లె అజయ్(18) ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అలాగే స్థానిక గటాలదెప్పివీధికి చెందిన తాకపూడి గణేష్ గన్నేరు పప్పు తిని ఆత్మహత్యకు పాల్పడి విషమ పరిస్థితిలో వున్నాడు. ఈ మూడు సంఘటనలకు సంబంధించిన వివరిలా వున్నాయి. పాలకొండ మండలం కొండాపురం గ్రామానికి చెందిన భోగిసాయి(22) శుక్రవారం అర్ధరాత్రి విద్యుత్‌షాకు గురై మృతిచెందాడు. భోగి శ్రీనివాసరావు, శాంతిలకు ఇద్దరు కుమారులు. స్థానిక డిపో వద్ద టిఫిన్ కొట్టు వ్యాపారం కొనసాగిస్తూ జీవనోపాధి సాగిస్తున్నారు. ఇద్దరు కొడుకులు తల్లిద ండ్రులకు చేదోడువాదోడుగా వుంటూ వ్యాపారానికి సహాయపడేవారు. ఇద్దరు డిగ్రీ వరకు చదివారు. వీరిలో సాయి పెద్దకుమారుడు. శుక్రవారం సెకండ్‌షో సినిమాకు వెల్లి తిరిగి వచ్చి ఇంటి వద్ద బయట కాళ్లు కడిగేందుకు ట్యాప్‌ను ఆన్‌చేయగా వర్షంతో తడిసిన మోటారు పైపుకు విద్యుత్ ప్రవహించడంతో సాయి విద్యుదాఘాతానికి గురయ్యాడు. ఈ లోగా గమనించిన కుటుంబీకులు ఎండు కర్రలతో కొట్టిన విడవలేదు. దీంతో మొయిన్ ఆపి చూసే సరికి సాయి తీవ్రంగా గాయపడ్డాడు. హుటాహుటీన పాలకొండ ఏరియా ఆసుపత్రికి తరలించగా సాయి అప్పటికే మృతిచెందినట్టు వైద్యవర్గాలు వెల్లడించారు. దీంతో ఆ తల్లిదండ్రులు ఒక్కసారిగా కుప్పకూలిపోయారు. శవపంచనామా అనంతరం పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని కుటుంబీకులు అప్పగించారు. స్థానిక ఎస్ఐ శివప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహస్తున్నారు. పాలకొండ పట్టణం స్థానిక ఇందిరానగర్ కాలనీకి చెందిన గొర్లె అజయ్(18) తన ఇంట్లో శుక్రవారం రాత్రి 10 గంటల సమయంలో విద్యుత్‌వైర్లతో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గొర్లె గోపీ, శాంతిలకు ఇద్దరు కుమారులు. వీరిలో చిన్నకుమారుడు అజయ్ స్థానిక తమ్మినాయుడు కళాశాలలో డిగ్రీ ప్రథమ సంవత్సరం చదువుతున్నాడు. కొడుకు మృత్యువాత పడడంతో తల్లిదండ్రులు తల్లడిల్లిన వైనం వర్ణనాతీతం. డిగ్రీ చదువుతున్నాడని ఎందుకు ఆత్మహత్య చేసుకున్నాడో తెలియరావడం లేదని బంధువులు చెబుతున్నారు. అజయ్ త ండ్రి కాంప్లెక్స్ వద్ద పండ్ల వ్యాపారం చేస్తూ కుటుంబాన్ని నెట్టుకొస్తున్నాడు. క్షణికావేశంలో తీసుకున్న నిర్ణయం కారణంగా ఆ తల్లిదండ్రులకు తీరని కడుపుకోత మిగిల్చిందని పలువురు స్థానికులు తల్లడిల్లుతున్నారు. మృతిచెందిన అజయ్ మృతదేహాన్ని పాలకొండ ఏరియా ఆసుపత్రికి తరలించారు. పోస్టు మార్టం అనంతరం మృతదేహాన్ని తల్లిదండ్రులకు అప్పగించారు. ఎస్ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నట్టు మృతికి గల కారణాలపై ఆరా తీస్తున్నట్టు పోలీసులు తెలిపారు. అయితే స్థానికులు మాత్రం ప్రేమ వ్యవహారంగా చెప్పుకోవడం వినిపిస్తోంది. పాలకొండ పట్టణం స్థానిక గటాల డెప్పి వీధికి చెందిన తాకపూడి గణేష్ గన్నేరు పిక్కలు తిని శుక్రవారం రాత్రి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. కటుంబీకులు తెలుసుకొని హుటాహుటీన పాలకొండ ఏరియా ఆసుపత్రికి తరలించగా ప్రస్తుతం మెరుగైన చికిత్స అందిస్తున్నట్టు వైద్యవర్గాలు తెలిపాయి. గణేష్ మృతికి కూడా ఎటువంటి కారణాలు తెలియరాలేదు.ఎస్ఐ శివప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నారు.

# దేశవిభజన బాధలను మరిచిపోలేం

## - డిఆర్‌ఎం కె.వెంకటరమణారెడ్డి

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 13 ప్రభాతవార్త:** స్వాతంత్ర్య పోరాటంలో ప్రజల త్యాగాలు, దేశ చరిత్రలో విభజన కష్టాలను ఎప్పటికీ మరిచిపోలేమని డిఆర్‌ఎం కె.వెంకటరమణారెడ్డి పేర్కొన్నారు. స్వాతంత్ర్య సంగ్రామం తుది దశలో సువిశాల భారతదేశ విభజన ఘట్టాన్ని మరువలేమన్నారు. ఆగస్టు 14న విభజన స్మ1తి దివాస్‌గా నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం, రైల్వే మంత్రిత్వ శాఖల ఆదేశాల మేరకు, శనివారం సాయంత్రం స్థానిక రైల్వే స్టేషన్‌లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. విభజన సమయంలో అనేక మంది ప్రాణాలను సైతంకోల్పోయారన్నారు. సామాజిక విభేదాలు, అసమానతలను తొలగించి భిన్నత్వంలో ఏకత్వాన్ని, సామాజిక సామరస్యాని ్న, మానవ సాధికారత స్ఫూర్తిని మరింతగా బలోపేతం చేసుకోవడంతోపాటు ఆ విషబీజాలను పారద్రోలేందుకు ఆగస్టు 14న పార్టీషన్ హారర్స్ రియంబ్రెన్స్ డే ను నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో అదనపు డిఆర్‌ఎం కె.సూర్యనారాయణ, రైల్వే అధికారులు



తులసీరాం, మల్లికార్జున, శివప్రసాద్, సయ్యద్ నూర్ ఉల్ హక్, శీతల్ బన్సల్, మురళీకృష్ణ, రామస్వామి మధుసూధన్‌రావు, రైల్వే పెన్షన్ సంఘం డివిజనల్ కార్యదర్శి సుంకప్ప, కార్మిక సంఘాల ప్రతినిధులు మల్లికార్జున, రాజశేఖర్, అధిక సంఖ్యలో రైల్వే సిబ్బంది పాల్గొన్నారు.

# దమ్ముంటే నిరూపించండి

## - టిడిపి అనవసర రాద్ధాంతం
## - ఎంపి మాధవ్ వీడియోపై మంత్రి సురేష్

**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు:** హిందూపురం ఎంపీ గోరంట్ల మాధవ్‌పై టీడీపీ అనవసరం రాద్ధాంతం చేస్తోందని ఆ వీడియో నిజమైనదైతే దమ్ముంటే టీడీపీ నిరూపించాలని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ డాక్టర్ ఆదిమూలపు సురేష్ సవాల్ విసిరారు. మాధవ్ వీడియో పై ఒక ప్రకటనలో మంత్రి స్పందించారు. సోషల్ మీడియాలో వచ్చిన వీడియో మార్ఫింగ్ చేసినదేనని ఆయన అన్నారు. దమ్ముంటే ఆ వీడియో మాధవ్‌దేనని నిరూపించాలి తప్ప రోజు అదే పనిగా రాజకీయ విమర్శలు చేయడం సరికాదన్నారు. ఈ వీడియోపై పూర్తి స్థాయి విచారణ జరిపి దీన్ని సృష్టించిన ఐటీడీపీ వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామని, దోషులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రాష్ట్రంలో వైసీపీకి, సీఎం జగనన్నకు పెరుగుతున్న జనాధరణ చూసి టీడీపీ నాయకులకు దిక్కుతోచడం లేదని అన్నారు. రాష్ట్ర ప్రజలు తిరస్కరిస్తున్నా టీడీపీ నేతలకు బుద్ధి రావడం లేదని, ప్రజాక్షేత్రంలో మరోమారు టీడీపీ అబాసుపాలు కాక తప్పదని మంత్రి అన్నారు.

